# తడిసిపోయిన పిల్లి

రచన : బాల

'ఇది తేజస్సు కార్యాలయం.'

ఉద్యోగులంతా — ఎవరి పనుల్లో వారు లీన మయ్యారు హాలులో—

'మీరేనా ఏడిటర్'

భయంకరంగా — యువకుడి చెవులో — స్త్రీ కంఠం ఉలికిపాటు...దిగ్భ్రమ.

'అవును, సమాధానం — పైకందని కంఠములో.

'నీవేనా ! అయితే; విను. నన్ను చెప్పనీ...'

'నలభై సం...వ...'

'ఏమి ? నేను స్త్రీని...' తిరిగి — అమంద్ర స్వరమే.

'అంతా నిశ్శబ్దం — యువకుడి....శరీరం.... వణుకుతుంది...ఎందుకో...?

'పదుచు క...న్య...'

'హాం ! కన్య...వు — కాదు — నేను స్త్రీని. స్త్రీ వాంఛలు నాలో — — ఓర్చదగ్గ సహనం — ఆదర్శమైన కోరికలు — — ఉద్దీపితమైన...... హృదయం. నామోహం చూసి చెప్పు.'

దీనంగా నిశ్చలంగా ముఖం కేసి, చూస్తాడు.

'నీవు స్వాతంత్ర్య ప్రియుడవా !....నాకంటి రెప్పలను....తిలకించు.....ప్రభాతకాలం దివ్య తేజస్సు...చూశావా ! పలుకులు గాదు ఉక్కు తునకలు.

...

చుఱుకుదనము ఏఱ్ఱని పెదిమలు చుక్కల్లా మెటిసే ఆకనుద్వయము అంతా శృంగారం.

'అయితే' అంటాడు గద్గద స్వరముతో.

'ఆం!...విను. నీవు...చీ ఆ ఆ స్వతంత్రత మాకెందుకు సరే...నీ వెవరి మగడవు.'

'వివాహం...ఆ...శ...వు.'



'భార్య...కాదు స్త్రీ....సహాయం....కోరు తావా ?'

'మా త...లు...' అనబోతాడు సందేహంగా.

'చాలు...స్త్రీలు స్వాతంత్ర్య సౌధాలను... నిర్మించు...ఆత్మ గౌరవానికి ఆదర్శంగా సమాన హక్కులను మనజాతి....అన్యాయ....దౌర్జన్యానికి...స్వస్తి బంధ విముక్తి....స్వేచ్ఛా!....స్త్రీ సహాయము లేని మీ జీవనం...నీ బట్టలు ఏవరు

తయారుచేస్తారు ?' అంది ఉక్రోషముతో.

యువకుడి హృదయంలో మార్పు—తలవని తలంపు-ఉత్తేజితు డయ్యాడు.

'శృంగార వీధి దర్జీ' అంటాడు ధీమాగా.

'హాఁ ! శుభ్రపర్చునదో !'

'బ్రాడ్వేలోని మా రజకుడు, మల్లడు.' అనాలోచితం—

'తిండి?' అంది. కోపంగా చురచుర చూస్తూ—

'భోజనశాల్లో...అయ్యర్...ఏంత రుచివంతంగా...నీవె...ప్పు...డై'

వినుపించుకోని ధోరణిలో.



పడకటిల్లు సరిపరిచేదెవ్వరు అందివినుగ్గా వయసు కానిలో...నవ్వు...ధైర్యం...నూతనోత్సాహం.

'నా పరిచారకుడు....రంగడు....నిండు....యౌవ్వను' డనబోయాడు.

స్త్రీ ముఖం ఏఱ్ఱ బారింది.

'ఛీ ఛీ' అంటూ ఉద్రేకంగా బయలుదేరింది. ఎక్కడికో...?'

అతను తడిసిన పిల్లిలా చూస్తూ నిల్చుండి పోయాడు.

# * అంధకారం *

అంధకారము
అంధకారమయ్యెను
ప్రకృతంతయు
ఉరుము మ్రోతలు
మారుమ్రోగెను
చీకటయ్యెను
జీవితంబు

దారి తెలియదు
ఈ నిశలలో—
యెరుపు వైనను
మింటె నొక్కటే
వెదకి చూచిన
కానుపించదు
చీకటయ్యెను
జీవితంబు

తుపాను గాలులు
యడారి యంతయు
భయము కొల్పెను
ప్రకృతంతయు
జీవులన్నియు—బయట పైన
నిర్జీవులైనవి
చీకటయ్యెను
జీవితంబు

ఇంతలోనే
వింత వెలుగు
మెరుపు మెరసెను
మింటి నొక్కటి
మెరపులోని
వెలుగులో
మెరసి పోయినవి
జీవు లన్నియు.

—మొలీనా.